ప్రజాశక్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నేడు 'గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ' సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మరుగున పడుతున్న మాతభాషను పరిరక్షించాలని, విద్యార్థులు, పరిశోధకులు, ప్రజలకు సమాచార వనరులను అందుబాటులో ఉంచాలని, గ్రంథాలయాల నాణ్యత, పని తీరును మెరుగుపరిచి ఉద్యోగ నియామకాలు జరపాలని, ప్రజల నుండి వసూలు చేసిన గ్రంథాలయ సెస్సును గ్రంథాలయాల అభివృద్ధికే ఉపయోగించాలని కోరుతూ ఆదివారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు 'ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ' రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు కె.స్వరూపరాణి తెలిపారు. విజయవాడ గవర్నరుపేటలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో జరిగే ఈ సదస్సులో "విద్యా సంస్థలు – గ్రంథాలయాలు", "సాంకేతిక యుగం – పుస్తక పఠనావశ్యకత", "పౌర గ్రంథాలయాలు – సమస్యలు – పునర్నిర్మాణం", "పౌర గ్రంథాలయాలు– సాహిత్య ప్రాధాన్యత" అంశాలపై పలువురు కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీతలు, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు మాట్లాడతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితలు, కవులు, ప్రచురణ కర్తలు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, ఉపాధ్యాయులు, కళాకారులు, మేధావుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ముడ భవితవ్యంపై నీలినీడలు !

- సిఆర్‌డిఎలో విలీనానికి మంత్రి కొల్లు కసరత్తు
- పిపిపిలో కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కోసం ప్రతిపాదనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ముడ అభివృద్ధిపై కూటమి నేతల మాటల్లో చేతల్లో సయోధ్య కనిపించడం లేదు. అభివృద్ధిపై ఒకరు ఒక మాట చెబుతుంటే మరొకరు మరొకరంగా మాట్లాడుతున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ముడ చైర్మన్ ప్రసాద్ మాటలు, చేతలు పరిశీలించినప్పుడు ఈ విషయం స్పష్టమవుతుంది. ముడను సిఆర్‌డిఎలో విలీనం చేయాలని మంత్రి, పిపిపిలో ముడ కార్యాలయ భవనాన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామనిముడ చైర్మన్ చెప్పడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో ముడ భవితవ్యంపైన నీలినీడలు కమ్ముకున్నాయి.

జిల్లా కేంద్రం మచిలీపట్నంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతో మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడ)ను 2016లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొలుత 426.16 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటైన ముడను 2020లో 2076.76 కిలోమీటర్లకు విస్తరించింది. తాజాగా ఎపి రాజధాని అమరావతికి పోర్టు సిటిగా బందరును అభివృద్ధి చేయడానికి ముడను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(ఎపిసిఆర్‌డిఎ)లో మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో విలీనం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిపాదించారు. ఆ దిశగా ముడ విలీనానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

పిపిపిలో కార్యాలయ నిర్మాణానికి చైర్మన్ ప్రతిపాదనలు

కూటమి పొత్తులో భాగంగా ముడ చైర్మన్ పదవిలో బిజెపికి చెందిన ప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. చైర్మన్‌గా ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యం(పిపిపి)లో (ముడ) కార్యాలయ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. దీని కోసం కలెక్టర్

క్యాంపు కార్యాలయం వెనుక రెండు ఎకరాల స్థలం ఇవ్వాల్సిందిగా జిల్లా అధికారులను కోరారు. ఈ ప్రతిపాదనలు జిల్లా స్థాయిలో పరిశీలన పూర్తయింది. ఈ ఫైల్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్‌లో (ఎంఎయుడి) పరిశీలనకు పంపారు. త్వరలోనే అనుమతులు తీసుకు వచ్చి పిపిపిలో కార్యాలయం నిర్మాణం పూర్తి చేస్తామని ప్రసాద్ చెబుతున్నారు.

విలీనమా? కార్యాలయమా?

సాధారణంగా లే అవుట్‌లు, గృహ, అపార్టుమెంట్‌లు, వ్యాపార సముదాయాల నిర్మాణ ఫీజుల ద్వారా పట్టణాభివృద్ధి సంస్థలకు నిధులు సమకూరతాయి. ఈ నిధులతో కార్యాలయ చైర్మన్, ఉద్యోగ, సిబ్బంది వేతనాలు చెల్లిస్తారు. మిగిలిన నిధులతో కార్యాలయ భవన నిర్మాణం, సంస్థ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తారు. దీనికి విరుద్ధంగా సంస్థ కార్యాలయ భవన నిర్మాణాన్ని ఎక్కడ లేని విధంగా పిపిపిలో నిర్మించడానికి ప్రసాద్ ప్రతిపాదించారు. ఒకపక్క బందరు సిఆర్‌డిఎలో విలీనానికి మంత్రి కసరత్తు చేస్తుంటే..మరొకపక్క విలువైన స్థలంలో ముడ కార్యాయ భవనాన్ని పిపిపిలో నిర్మించేందుకు చైర్మన్ ప్రసాద్ సన్నాహాలు చేయడం సర్వాత్రా చర్చనీయాంశమైంది.

పోప్ ఫ్రాన్సిస్‌కు కన్నీటి నివాళి

వార్త 6లో

గుణదల చర్చిలో పోప్ ఫ్రాన్సిస్‌కు నివాళులర్పిస్తున్న మత గురువులు

సమ్మె నోటీసును చూపుతున్న ఆయుష్మాన్ హెల్త్ ఆఫీసర్లు

సమ్మెకు ఆయుష్మాన్ హెల్త్ ఆఫీసర్లు సన్నద్ధం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూ, చాలీచాలని జీతాలతో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తూ కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ జీతానికి పనిచేస్తూ ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం తమకు ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతున్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కమిటీ హెల్త్ ఆఫీసర్లు కోరుతున్నారు. ఈపీఎఫ్‌లను పునరుద్ధరించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్టును ప్రకటించాలని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అయినా సమస్యను పరిష్కరించకపోవడంతో 15వ తేదీ నుండి నిరసన తెలియజేస్తున్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఈ నెల 28న సోమవారం నుండి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు విధులకు హాజరవ్వకుండా శాంతియుత వాతావరణంలో సమ్మె చేయడానికి సిద్ధమయ్యారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. తమ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించే వరకు (మిగతా 2లో)

మత్స్యకారులకు ఆర్థిక భరోసా

- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ
- 'మత్స్యకారుల సేవ'లో భాగంగా రూ.26.15 కోట్లు జమ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తోందని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి గంగపుత్రులకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు చొప్పున మెగా బ్యాంకు చెక్కును అందజేశారు. కృష్ణాజిల్లా స్థాయిలో బందరు కలెక్టరేట్ విసీ హాల్లో జిల్లా కలెక్టర్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి 13,077 మంది మత్స్యకారులకు సంబంధించి 26 కోట్ల 15 లక్షల 40 వేల రూపాయల మెగా బ్యాంకు చెక్కును పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మత్స్య సంపద సంరక్షణకు

మత్స్యకార సేవలో భాగంగా మత్స్యకారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ బాలాజీ

సముద్ర తీరంగల ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట నిషేధం విధించబడిందన్నారు. జిల్లాలో మచిలీపట్నం, కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను మండలాలు తీర ప్రాంత మండలాలుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత గల మత్స్యకారుల గణన చేపట్టడం జరిగిందని, 2,263 బోట్లు ఉన్నాయని 13,331 మంది మత్స్యకారుల పేర్లను అప్లోడ్ చేయగా అందులో 13,077 మందిని ఈ సంవత్సరానికి వేట నిషేధ భతికి అర్హులుగా గుర్తించామన్నారు. వారికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య సంపద యోజన పథకాన్ని మరో సంవత్సరం పొడిగించిందని ఆ పథకాన్ని మత్స్యకారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించి మత్స్యకారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఐ నాగరాజు డిడి సిహెచ్ ప్రసాద్, ఏడి రమేష్, ఎఫ్‌డిఒలు ప్రతిభ, సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాదు పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఇండోర్ స్టేడియం
త్వరగా నిర్మించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: విద్యాధరపురం ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం విద్యాధరపురం స్టేడియం, నైజాంగేట్ ఔటఫాల్ డ్రైన్, ఆర్టీసీ వర్కుషాప్ రోడ్డు, లేబర్ కాలనీ, ఔటఫాల్ డ్రైన్, విద్యాధరపురం అన్న క్యాంటీన్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యాధరపురం లోని నిర్మాణం దశలో ఉన్న ఇండోర్ స్టేడియం త్వరితగతిన పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. నైజాం గేట్ ఔటఫాల్ డ్రైన్, ఆర్టీసీ వర్కుషాప్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న ఔటఫాల్ డ్రైన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి జరుగుతున్న డీసిల్టింగ్ పనులు పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజారోగ్యం సిబ్బంది సమన్వయంతో ఫ్లోటింగ్ గార్బేజ్, సిల్ట్‌లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి అవాంతరం లేకుండా చూసుకోవాలని అన్నారు. తదుపరి విద్యాధరపురంలోని అన్నా క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సౌకర్యంలో అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్న క్యాంటీన్ కి వచ్చే ప్రజలకు క్యూఆర్ కోడ్ ద్వారా అన్న క్యాంటీన్ లో గల వసతులపై వారి అభిప్రాయాన్ని ఎలా తెలియపరచచ్చు అక్కడున్నవారికి తెలియపరిచారు. నగర పరిధిలో గల అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ పాల్గొన్నారు.

భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల: పమిడిముక్కల మండలంలోని పైడికొండలపాలెం, అమీనాపురం, వీరంకి, మేడూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో భూసార పరీక్షల కోసం రైతుల పొలాల నుండి మట్టి నమూనాల సేకరణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీపై ఎరువులు తదితర ప్రభుత్వ పథకాలకు భూసార పరీక్ష ఫలితాలు ముడిపడి ఉన్నాయని, భూసార పరీక్షలను చేయించుకుని అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను వాడి నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు .రైతులందరూ గ్రామ రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించి మట్టి నమూనాలను తీయించుకొని పరీక్షా ఫలితాలను పొందాలని అన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వేగంగా పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి సాయిల్ టెస్టింగ్ లాబ్ లకు పంపించాలన్నారు.

బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు స్పందన : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీలు వచ్చాయని తెలిపారు. మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీలకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు.

ఆదర్శ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు : కలెక్టర్

మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వచ్చే మే నెల 11 వ తేదీన పి ఎం సూర్య ఘర్ పథకం మంజూరు కోసం ఎంపిక చేసిన 9 ఆదర్శ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సిపి డి సి ఎల్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంపై జిల్లా అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లు మండల ప్రత్యేక అధికారులకు కార్యశాల నిర్వహించారు.తొలుత నోడల్ అధికారి రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఎం సూర్య ఘర్ పథకాన్ని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మే నెల 11 వ తేదీన పిఎం సూర్య ఘర్ పథకం నూటికి నూరు శాతం అమలు చేయుటకు 9 ఆదర్శ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో మచిలీపట్నం మండలంలో చిన్నాపురం, గూడూరు మండలంలో ఆర్యి పల్లి, పెడన మండలంలో నందమూరు, ఉంగుటూరు మండలంలో ఆతుకూరు, బాపులపాడు మండలంలో వేలేరు, పెదపారుపూడి మండలం లో వెంట్రా ప్రగడ, కంకిపాడు మండలంలో కే ఎస్ ఎన్ పాలెం, కందాలంపాడు, చల్లపల్లి మండలంలో యార్లగడ్డ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు ఎంపిక చేశామన్నారు.ఆ గ్రామాల్లో వచ్చే మే నెల 11వ తేదీన సూర్య ఘర్ పథకం మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీ లోగా వెండార్లను గుర్తించి ఎంపిక పూర్తి చేయాలన్నారు. వచ్చే మే నెల 11 వ తేదీన ప్రత్యేక శిబిరం సందర్భంగా అదే రోజున బ్యాంకర్లు వెండార్లకు లబ్ధిదారులు కోరుకున్న విధంగా రుణాలు మంజూరు చేయాలన్నారు.ఒక కిలో వాట్ యూనిట్ సౌరఫలకాలకు 30 వేల రూపాయలు, రెండు కిలోవాట్ సౌరఫలకాలకు 60 వేల రూపాయలు, మూడు కిలో వాట్ ఆపైన సౌర ఫలకాలు ఏర్పాటుకు 78 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందన్నారు. .ఈ కార్యశాలలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సిపిడిసిఎల్ ఎస్ ఇ సత్యానందం, డిఆర్డిఏ, డ్వామా పి డి లు హరిహరనాథ్, శివప్రసాద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఉయ్యూరు ఆర్డీవోలు స్వాతి, హేలా షారోన్ పాల్గొన్నారు.

ఘనంగా 'అభ్యాస' వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుణదలలోని అభ్యాస విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కష్ణాజీ మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మకత వెలికితీసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వేడుకల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధురై కార్పొరేషన్‌ను సందర్శించిన కార్పొరేటర్ల బృందం

ప్రజాశక్తి-విజయవాడ: రెండు వేల కోట్లు ఖర్చు చేసి మధురై నగర ప్రజలకు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు మధురై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఇంద్రాణి పొన్వసంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల విజ్ఞాన యాత్రకు వెళ్లిన విజయవాడ నగర పాలక సంస్థ కార్పొరేటర్ల బృందానికి శనివారం అన్నమలైలోని మధురై మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్, కమిషనర్ చిత్ర విజయన్‌త అధికారులు స్వాగతం పలికారు. విజయవాడ డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజ, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లకు స్వాగతం పలికిన మధురై మేయర్ ఇంద్రాణి పొన్వసంత్, కమిషనర్ చిత్ర విజయన్ విడివిడిగా వీఎంసి కార్పొరేటర్‌లను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మధురై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఇంద్రాణి పొన్వసంత్ మాట్లాడుతూ మధురై నగరం 100 వార్డులు, ఐదు జోన్లతో రూపుదిద్దుకుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో రెండవ అతిపెద్ద కార్పొరేషన్ మధురై నగరపాలక సంస్థ అని అన్నారు. స్థానిక ప్రజలకు త్రాగునీటి సరఫరా కోసం రెండు వేల కోట్ల రూపాయలతో అమత్ ప్రాజెక్టు ద్వారా ప్రతి రోజు 24 గంటలు త్రాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. తమిళనాడు అసెంబ్లీ లాగ ఉన్న మధురై కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌ను స్థానిక మేయర్, కమిషనర్ వీఎంసి కార్పొరేటర్ల బృందానికి చూపించి, కౌన్సిల్ హాలు ప్రత్యేకతలను వివరించారు. మధురై నగర కమిషనర్ చిత్ర విజయన్ మాట్లాడుతూ మధురై నగరం స్మార్ట్ సిటీ నగరం అని అన్నారు. ముఖ్యంగా మధురై మున్సిపల్ కార్పొరేషన్ లో పెరియార్ బస్టాండ్‌ను 174.56 కోట్ల నిధులతో ఐదు అయిదంతస్తులు నిర్మించారని అన్నారు. అందులో రెండు అంతస్తులు బేస్మెంట్ కొరకు మూడు అంతస్తులు భవనాన్ని నిర్మించారని అన్నారు. ముఖ్యంగా బేస్మెంట్లో రెండు అంతస్తులు ఉన్నప్పటికీ వర్షాకునిటి నిలువలు బేస్మెంట్లో రాకుండా స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ మేనేజ్మెంట్ నిర్వహణ చేశారని దాని కొరకు నాలుగు లక్షల క్యూసెక్కుల నీటి నిలువలు ఉండగలగా సంపులు ఏర్పరిచి వాటిలో నిలువ ఉన్న నీరును ఫైర్ సేఫ్టీ కొరకు వాడతారని తెలిపారు. తదుపరి మధురై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పెరియార్‌లోని పెరియార్ బస్టాండు మ్యాప్ ఆధారంగా నిర్మించిన భవనాన్ని కార్పొరేటర్ల బృందం సందర్శించింది.

నోవాటెల్‌లో
పెళ్లి సందడి 2.0 ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : నగరంలోని హోటల్ నోవాటెల్ నందు పెళ్లి సందడి 2.0 ను పరిచయం చేస్తున్నట్లు నోవాటెల్ వరుణ్ మేనేజర్ మనీష్ పాటక్ తెలిపారు. రింగ్ రోడ్డు వద్ద గల హోటల్ నోవాటెల్ నందు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము రూపొందించిన పెళ్లి ప్యాకేజీ చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా పెళ్లికి అవసరమైన అన్ని అంశాలను డెకరేషన్, రుచికరమైన, సాంప్రదాయక వంటకాలు, క్యురేటర్ వినోదం, ఈవెంట్ ఆర్కెస్ట్రా, అన్నిటినీ ఒకే చోట అందిస్తుంది అన్నారు. వివాహ వేడుక జీవితంలో ఒక చిరస్మరణీయమైన అనుభూతిని అందించే విధంగా వివాహ ప్యాకేజీను రూపొందించినట్లు తెలిపారు. రూ.5.5 లక్షలతో పెళ్లి సందడి ప్యాకేజ్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇంకా ఇతర ప్యాకేజ్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు.

Before The District Consumer Disputes Redressal Commission : Nellore

C.C.No. 125/ 2024

Mavilla Kaveri - Complainant
Vs

1. **M/s. TVS Motor Company,**
Rep.by its Managing Direcotr,
Post Box No.4, Haritha, Hosur -635109,
Krishnagiri District, Tamilnadu, India.
and 3 others - Opposite Parties

Notice to 2nd Opposite Partie

M/s, TVS Motor Company,
Rep.by its Manager, D.No.58-2-35,
NCK Plaza, Near NTR Circle, Patamata,
Vijayawada - 520010.

పై నెంబరున కంప్లయినెంట్ మీ మీద C.C.No. 125/2024 దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వెంకటేశ్వర రావు, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
ఇ.రేవతి, బి.ఎ., బి.ఎల్.,
కంప్లయినెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మొదటిపేజీ తరువాయి

సమ్మెకు ఆయుష్మాన్ హెల్త్ ఆఫీసర్లు సన్నద్ధం

ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ముందు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. శనివారం సమ్మె నోటీసు అందజేసిన వారిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల అసోసియేషన్ జేఏసీ నాయకురాలు పి.ఝాన్సీ, పి.నాగబాబు, ఎస్ ప్రియా, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకోండి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : "హౌసింగ్ ఫర్ అలొ" కార్యక్రమం ద్వారా మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ లోని అర్హత గల లబ్ధిదారులకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించదని బందర్ ఆర్ డి ఓ కె.స్వాతి ప్రకటనలో తెలిపారు. కావున, మచిలీపట్నం రెవెన్యూ డివిజన్‌లోని అన్ని గ్రామాలలోని అర్హులైన వారు, సమీపం లో ఉన్న గ్రామ సచివాలయంలో ఇంటి స్థలం మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** అందరికీ గృహ నిర్మాణం పథకంలో భాగంగా మండలంలో అర్హత ఉన్న లబ్ధిదారులు కొత్త ఇళ్ల స్థలానికి దరఖాస్తు చేసుకోవాలని మండల తాసిల్దార్ బి. లోకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని మంజూరు చేయు ఉన్నట్లు తెలిపారు. లబ్ధిదారులు దారిద్ర రేఖ దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల వద్ద తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని కోరారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** నివేశన స్థలాలకు దరఖాస్తులు చేసుకో వాలని తాసిల్దార్ జె విమల కుమారి అన్నారు. శనివారం తహశీల్దార్ విమలా కుమారి మీడియాతో మాట్లాడుతూ ఉంగుటూరు మండలంలోని అర్హత గల లబ్ధిదారులకు పట్టణంలో రెండు సెంట్లు, మరియు గ్రామంలో మూడు సెంట్లు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : సామాన్యుడిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక 28వ వార్డులో ఎమ్మెల్యే రాము మీకోసం-మీ వెనిగండ్ల ఉదయపు పర్యటన నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే, కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమి నేతలతో కలిసి కాలి నడకన వార్డులోని ఇందిరా నగర్ కాలనీ, న్యూ ఇందిరా నగర్ కాలనీ, వాంబే కాలనీ, విజయవాడ రోడ్డు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో 28వ వార్డులో రోడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ ఏఈ షేక్ రఫీ, 28వ వార్డు టిడిపి నాయకులు పులవర్తి డేవిడ్, రెడ్డి అప్పారావు, కొడాలి రాజా పాల్గొన్నారు.

లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాలపై జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లాడ్జి,హోటల్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటల్స్,లాడ్జ్ పరిధిలో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు తావుండ కూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వీటిని అడ్డాగా నిర్వహిం చరాదని, పోలీస్ వారి ఆదేశాలను మీరి ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలకు హోటల్/ లాడ్జిలను అద్దెకు ఇస్తే అటువంటి నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. హోటల్ లో బస చేయడానికి ఎవరు వస్తున్నారు, ఏ పనిపై వచ్చి ఎక్కడ బస చేస్తున్నారు, వారిలో అనుమానాస్పద స్థితిలో ఎవరైనా ఉన్నారా, అనే దాని గురించి కింది సమాచారం/పత్రాలు లాడ్జ్, హోటల్ నిర్వాహకులు సేకరించుకోవాలని అన్నారు.

క్రీడా పోటీల విజేతలకు బహుమతులు

బహుమతులు అందిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : క్రీడలు శారీరక దధత్వానికి, మానసిక ఉల్లాసానికి, సామాజిక అనుబంధాలకు ఎంతగానో తోడ్పడతాయని, ఉద్యోగుల సంఘం క్రీడల నిర్వహణకు కషి చేయడం అభినందనీ యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో తొలిసారిగా ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు వివిధ క్రీడల్లో పోటీలు జరిగాయి. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో క్రీడలు సాంస్కతిక పోటీల్లో విజేతలైన ఉద్యోగులకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రికెట్ లో విజేతగా నిలిచిన గుడ్లవల్లేరు మండల బందానికి, రెండవ స్థానంలో నిలిచిన నాగాయలంక మండల బందానికి ట్రోఫీలను అందజేశారు. అలాగే బ్యాడ్మింటన్‌లో, టెన్నికాయిట్లో, టగ్ ఆఫ్ వార్ లో, చెస్ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. డిపిఓ అరుణ క్రీడలు సాంస్కతిక విభాగాల చైర్మన్ బొమ్మ (శ్రీనివాసరావు, రాంబాబులు పలువురు పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరాన్ని అందమైన సుందరపనం గా తీర్చిదిద్దెందుకు కషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శనివారం గన్నవరంలో వివిధ అభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శిథిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు పరిశీలించారు.ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబితో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ తుల్లిమిలి రూనీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించారు.అనంతరం గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి రోడ్ లో మాంసం కోట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు.గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్యవైన్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన

ఘంటసాలలో...

కంకిపాడులో...

ప్రజాశక్తి-ఘంటసాల : జమ్ము కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి ఖండిస్తూ చల్లపల్లి బస్టాండ్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన నిర్వహించారు. చల్లపల్లి పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు సీనియర్ నాయకులు వాక రామచంద్రరావు, వెనిగళ్ళ వసంతరావు, జి సాంబశివరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి కరీములా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** దేశ పర్యాటకులపై కాశ్మీర్లో జరిగిన తీవ్రవాద దుశ్చర్యకు నిరసనగా యూటీఎఫ్ సిఐటియు ఉయ్యూరు మండల కమిటీల ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పివి రమణ అబ్దుల్ హబీబ్, విజయ, సిఐటియు నాయకులుబి రాజేష్, శివ నాగేంద్రం బి కీర్తి నాగమణి ప్రేమ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, నిరసిస్తూ సిపిఎం పెనమలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో యనమలకుదురులోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఎత్తున కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి షేక్ కాశీం అధ్యక్షతన జరిగిన నిరసన సభలో సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ముస్లిం పెద్దలు ముజఫర్ అహ్మద్, ఏక్ మౌలాలి, షేక్ బాజాని, అస్లామ్ భాయ్ ,పెనమలూరు మండల మహిళా నాయకురాలు షేక్ వలీబి, షేక్ బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక కార్మిక నగర్‌లోని మస్జీద్ -ఎ-మొహమ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో కాశ్మీర్ పెహెల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ దేశంలో శాంతి, హిందూ-ముస్లింల ఐక్యతకు సంకేతంగా శనివారం ర్యాలీని నిర్వహించారు. తొలుత దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. హాజీ సయ్యద్ మహబూబ్ అలీ, మసీద్ అధ్యక్షులు షేక్ అమీర్ భాషా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

ఆర్ఎంపి ఆత్మహత్య

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అప్పుల బాధ తాళలేక కుటుంబ కలహాల కార ణంగా ఓ ఆర్ ఎం పి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మచిలీపట్నం లో శనివారం చోటుచేసుకుంది. మచిలీపట్నం మండలం మేకావానిపాలెం పంచాయతీ నవీన్ మిట్టల్ కాలీనీ కి చెందిన కొమ్మిలేని సాయి కుమార్ గత 20 సంవత్సరాలుగా చిలకలపూడి లో ఆర్ ఎం పి వైద్యునిగా క్లినిక్ నడుపుతున్నారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తీసుకున్న వీడియో వైరల్ అవుతుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మతునికి దూరంగా ఉంటున్న భార్య పిల్లలు. అయితే అప్పులు తీర్చేందుకు చిలకలపూడి లోని రెండంతస్తుల భవనాన్ని అమ్మగా వచ్చిన సొమ్మును భార్య పిల్లలు బలవంతంగా లాక్కొని తనను ఒంటరిని చేశారంటూ వీడియోలో ఆవేదన వ్యక్తం చేసారు. అద్దెలు కూడా చెల్లించలేని స్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపిన వైద్యుడు, అప్పులు ఇచ్చిన వారంతా తనను క్షమించాలంటూ వీడియోలో వేడుకున్న మతుడు. సమాచారం తెలుసుకున్న బందరు రూరల్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

అనుమతుల్లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు

ప్రజాశక్తి-మొవ్వ :ప్రభుత్వం అనుమతి లేకుండా మండల పరిధిలోని గ్రామాలలో ఏ విధమైన మట్టి తవ్వకాలు నిర్వ హించరాదని తాసిల్దార్ కే మస్తాన్ పేర్కొన్నారు. మండల తాసిల్దార్ కార్యా లయంలో విఆర్వోలతో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామాలలో విఆర్వోలు దష్టిపెట్టి సకాలంలో సమాచారం అందించాలని సూచించారు. అనుమతులు తీసుకున్నవారు మట్టి తవ్వకాలు చేయాలని, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే జరపాలని రాత్రి వేళలో నిర్వహించరాదని, అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఏ విజయ దుర్గ, వీఆర్వోలు పాల్గొన్నారు

దొంగతనాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వేసవి కాలంలో గ్రామాలలో దొంగతనాలు జరిగేందుకు అస్కారం ఎక్కువగా ఉంటుందని సరైన జాగ్రత్తలు పాటించి ప్రజలు అప్రమత్తతగా ఉండాలని హెచ్చరికలు చేస్తూ మైకుద్వారా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎస్సై కె సురేశ్ బాబు తెలి పారు. వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు శెలవులు ఇవ్వడం వలన ఎక్కువగా కుటుంబ సభ్యులు విహార యాత్రలు, వివాహది శు భాకార్యక్రమాలకు వెళుతుంటారని, రాత్రులు ఆరుబయట ఇంటి ఆవరణలో నిద్రిస్తుంటారని తెలిపారు. ఈవరిస్థితుల్లో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున తగుజాగ్రత్తలు తీసుకుని, సరైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేస్తూ ప్రచారం చేస్తున్నామన్నారు. వేసవి శెలవుల్లో పిల్లలు నీటి కుంటలు, చెరువులు, కాల్వల వద్దకు వెళ్లకుండా తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-కోడూరు : ఉత్తమ గాయకుడిగా కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు ప్రశంసాపత్రం అందుకున్నారు. పంచాయతీరాజ్ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా గత మూడు రోజులుగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. శనివారం పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో "గాంధీ పుట్టిన దేశమా ఇది"అన్నపాఠకు శేషగిరిరావు ఉత్తమ గాయకుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా డిపిఓ జె.అరుణ శేషగిరిరావుకు ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేసి అభినందించారు.

తిరుపతమ్మను దర్శించుకున్న ట్రైనీ ఐపిఎస్

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మను ట్రైనీ ఐపిఎస్ అధికారి సౌమ్యరెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలుకగా వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం ఆలయ అధికారులు శేషవస్త్రాలు, ప్రసాదంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎంఎస్ కె.అర్జున్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని చిట్యాల గ్రామంలో వథాగా తాగునీరు అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల వారికి నీరు వెళ్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మత్తుపదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్సైజ్ అధికారులు శనివారం మద్య పానం, మత్తు పదార్థాల నుండి విముక్తి అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్

మద్యం, మత్తు పదార్థాలకు ఆకర్షితులై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, కళాశాల ప్రిన్స్‌పల్ రంగా నాగేంద్రబాబు సూచించారు. కాబట్టి వాటి జోలికి పోకుండా భవిష్యత్‌పై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.కృష్ణ వేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరస్పరం ఫిర్యాదులు

ప్రజాశక్తి - వత్సవాయి : తన విధులకు ఆటంకం కలిగిస్తూ ఇద్దరు యువలకు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని దేశ్ పాలెం గ్రామ కార్యదర్శి షేక్ జుబేదా వత్సవాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాను ఏడు నెలలుగా దేశపాలెం గ్రామంలో విధులు నిర్వహిస్తుండగా ఆ గ్రామానికి చెందిన ఎ.హరీష్, జిలాని తన విధులకు తరచు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు పంచాయతీపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ తనను మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. హరీష్, జిలాని కూడా కార్యదర్శి షేక్ జుబేదాపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంకును మరమ్మతులు చేయించకపోవడం, సైడ్ కాల్వల్లో పూడిక తీయించకపోవడంపై తాము ఫిర్యాదు చేశామని దీంతో తమపై పోలీసులకు జుబేదా ఫిర్యాదు చేశారని ఆ యువకులు పేర్కొన్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బైక్ పల్టీ కొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జరిగింది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన షేక్ మోదీన్ (17) రామచంద్రుని పేట నుండి షేర్ మహమ్మద్ పేట కు బైక్ పై వస్తుండగా మైస్సమ్మ డొంక్క సమీపంలో బైక్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోదిన్ తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగత్రుడిని తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడు. మృతుని అన్న షేక్ యాసిన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గల స్టార్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నర్సరీ నుండి 5 వరకు చదివిన విద్యార్థిని సయ్యద్ అజిమాబాను గ్రామంలో గల హైస్కూల్లో పదవ తరగతి లో 572 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించింది. జగ్గయ్యపేట మండలంలోని అన్ని జిల్లా పరిషత్ స్కూల్ తరపున రెండవ ర్యాంకు సాధించినందుకు గాను స్టార్ కిడ్స్ స్కూల్ యాజమాన్యం అజిమాబాను ను అభినందించి 5,000 రూపాయలు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏసుబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి - నందిగామ : వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నందిగామ నియోజకవర్గం ముస్లిం జెఎసి, లౌకిక వాద పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నుండి చేపట్టిన నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి విమర్శిస్తూ చందర్లపాడు బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రదాడులను ఖండించారు. అనంతరం నందిగామ ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ బాలకృష్ణను ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు పెద మసీదు ముతవల్లి షేక్ ఖాజా, ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు రజ్వీ, కమాల్, ప్రజా సంఘాల నాయకులు ఖాసిం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ముస్లిం జెఎసి, లౌకిక వాద పరిరక్షణ కమిటీ

జడ్జికి సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు హాల్లో మెజిస్ట్రేట్ ఎం.రేష్మ కడపకు బదిలీ అయ్యారు. నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేజిస్ట్రేట్ రేష్మను శుక్రవారం న్యాయవాదులు సన్మానించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, న్యాయవాదులు మాట్లాడుతూ మేజిస్ట్రేట్ రేష్మ తల్లి శాంతి అడిషనల్ డిస్ట్రిక్ జడ్జిగా ప్రస్తుతం పనిచేస్తున్నారని, గతంలో మన నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. నందిగామ బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ఉపాధ్యక్షులు వరదబోయిన విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, లైబ్రేరియన్ షేక్ ఆజాద్, మాజీ బార్ అధ్యక్షులు మన్నెం నారాయణరావు, పింగళి లక్ష్మీ నరసింహారావు, కన్నెగంటి జీవరత్నం, కాట్రా సత్య నారాయణ మాజీ ఏపీపీలు బొందలపాటి రామకృష్ణ, మట్ట ప్రసాద్, జిల్లా ఏపీపీ, ఏజీపీలు ఈశ్వర ప్రగడ రంగారావు, యర్రమరెడ్డి బాబురావు దర్శి అర్జున్, అనురాధ, పరిటాల ప్రదీప్, కేశవ పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసనలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పలుచోట్ల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో సిపిఎం శ్రేణులు శనివారం నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి మహేష్, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.విఠల్ రావు, సిపిఎం నాయకులు రమణమ్మ విజయ్, నవీన్, అంజలి, నాయుడు, సిఐటియు నాయకులు రాజేశ్వరి, మంగమ్మ, అచ్చమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శన

జగ్గయ్యపేటలో ప్రదర్శన

కంచికచర్లలో

ఎ.కొండూరులో

జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాశ్మీర్‌లో పహల్గంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన భారతీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి వైఎస్.మాధవ శర్మ, ఇఒఆర్‌డి కె.పద్మావతి, మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు, సీనియర్ అసిస్టెంట్ డి.కిశోర్ కుమార్, సీనియర్ పంచాయతీ కార్యదర్శి బి.జగ్గయ్య, టైపిస్ట్ జి.లక్ష్మీ తిరుపతమ్మ, ఆఫీసు సబార్డినేట్ కె.తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, ఎఐటియుసి నాయకులు, రచయితల సంఘ సభ్యులు అబ్బాస్ ఆలీ, సరికొండ రాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. **భవానీపురం :** అమాయకపు పర్యాటకులపై ఉగ్రదాడికి పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదుల హత్యాకాండను నిరసిస్తూ భారతదేశ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినదించడం మన జాతీయ సమైక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. **వీరులపాడు :** మండలంలో జుజ్జూరు కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నఅంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగజ్జివన్ రావు మహాత్మా గాంధీకి పలువురు నివాళులర్పించారు **కంచికచర్ల** సిఐటియు ఆధ్వర్యంలో కంచికచర్లలో శనివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, సిఐటియు జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు జూహిదా, సిఐటియు మండల అధ్యక్షురాలు పుల్లమ్మ, హాకర్స్, ఆశ వర్కర్, అంగన్‌వాడీ, పంచాయతీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు** : జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడిని ఖండిస్తూ చీమలపాడు కొత్తూరు సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యాన కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి జరిపిన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని దేశ ప్రజలకు రక్షణ కల్పించాలని, ఖాళీగా ఉన్న రక్షణ దళ పోస్టులను భర్తీ చేయాలని, ఉగ్రవాదం నశించాలని, ప్రపంచశాంతి వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల నాగరాజు, సోములు, ఆనందరావు, ఉషారాణి, కొర్లపాటి రవీంద్ర, పంబా వెంకటరత్నం, దావీదు, పి.జ్యోతి, ఎస్,మానస ములగపాటి అశోక్, మిరియాల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి - వత్సవాయి : ఓ మహిళ మెడలోని గొలుసు అపహరించిన సంఘటన మండలంలోని పెనుగంచిప్రోలు గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు నందిగామకు చెందిన నాగమణి వత్సవాయి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా ముండ్లపాడు సమీపంలోని వెనుక స్కూటీపై వచ్చిన వ్యక్తి ఆమె మెడలో బంగారం గొలుసు లాగటంతో సగానికి తెగిపోయింది. స్కూటీని మహిళ నడుపు తుండగా వెనుక కూర్చుని ఉన్న వ్యక్తి గొలుసు లాగినట్లు బాధితురాలు తెలిపింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

బెల్లం విక్రయాలపై బెదిరింపులు సరికాదు

ప్రజాశక్తి - తిరువూరు : జిల్లాలో ఎక్కడా లేని విధంగా బెల్లం విక్రయిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తిరువూరు ఎక్సైజ్ సర్కిల్ అధికారులు సామాన్య కిరాణా వ్యాపారులను హెచ్చరించటంతో వారు భయాందోళన చెందుతున్నారని ఛాంబర్ అఫ్ కామర్స్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఛాంబర్ కామర్స్ ఆధ్వర్యంలో కిరాణా మర్చంట్స్ వ్యాపారులు తహశీల్దార్ కె.లక్ష్మీకి శనివారం వినతిపత్రం అందజేశారు. తాము సారాకు ఉపయోగించే బెల్లం విక్రయించటం లేదనీ ఎక్సైజ్ అధికారులకు చెబుతున్నా వినకుండా తమను భయాందోళనకు గురిచేస్తున్నారు. వ్యాపారులు తహశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి తమ వ్యాపారాలకు నష్టం చేకూర్చకుండా చూడాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరు గంగబాబు, ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చిన్న వెంకటేశ్వరరావు, ఛాంబర్ అఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు దోసపాటి రవికుమార్, ఛాంబర్ కామర్స్ కోశాధికారి దారా రాము, సభ్యులు జి.జగన్, పరిసే కృష్ణ పాల్గొన్నారు.

గంజాయి, మోటారు సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గులాబితోట ఏరియాలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులనుండి రూ. 60 వేల విలువైన 9.5 కేజీల గంజాయిని, చోరీ చేసిన మూడు మోటార్ సైకిళ్లను విజయవాడ సిటీ టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ గులాబీతోట ఏరియాకు చెందిన అనపర్తి మనోజ్ పార్థ,పెనమలూరు, వణుకూరు గ్రామానికి చెందిన షేక్ ఆలీబాబా ఎ.ఆలీ, వీరితో పాటు మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా పరిచయమై సులభంగా డబ్బులు సంపాదించడానికి అలవాటుపడ్డారు. వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిళ్లను దొంగిలించి వాటిపై ఒరిస్సా బోర్డర్‌కు వెళ్ళి అక్కడ ఈ వాహనాలను అమ్మి వచ్చిన డబ్బులతో అక్కడ గంజాయిని అక్రమంగా కొనుగోలు చేస్తున్నారు. ఆ గంజాయిని విజయవాడలోని పలు ప్రాంతాల్లో యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

ముఠా కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టాలు తేవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అసంఘటిత రంగంలోని ముఠా కార్మికుల హక్కుల పరిరక్షణకై చట్టాలు తీసుకురావాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఎఐటియుసి అనుబంధ ముఠా కార్మిక సంఘం 43వ మహాసభ సందర్భంగా పాత బస్తీ లెనిన్ భవన్ వద్ద నుండి ప్రదర్శనగా సామరంగం చౌక్, గుడివాడ వారి వీధి, మెయిన్ బజార్ ప్రాంతాల్లో ప్రదర్శన చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

● కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత రాజ్యాంగ స్థానంలో మనుస్మృతి పునప్రతిష్టించాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఉవ్విళ్ళూరుతు న్నాయని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి అన్నారు. . శనివారం ఉయ్యూరులోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన కెవిపిఎస్ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన సిద్ధాంత ఆశయాలతో కెవిపిఎస్ పోరాడుతుందని ఆయన అన్నారు. కుల సమస్య అనేక హింసలకు కారణం అవుతుందని జాతీయ నేర విభాగం నివేదిక ఆధారంగా ప్రతి గంటకు ఒక అత్యాచారం వారానికి హత్య అనేక హింసాత్మక ఘటనలో రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలోనే పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇలాకా లోనే దళితులు సాంఘిక బహిష్కరణకు గురయ్యారని నేటికీ కూడా కొనసాగటం ఆందోళనకరమని ఆయన అన్నారు. తిరుపతిలో లడ్డు కల్తీ అయితే విజయవాడ దుర్గమ్మ గుడి మెట్లు కడగటం సనాతనమా, సొంత నియోజకవర్గంలో బహిష్కరణకు గురైన దళితుల పట్ల వివక్ష చూపడం సనాతనమా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో గౌరవప్రదమైన పదవిలో ఉండి, ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు ఉప సభాపతి రఘురామకృష్ణం రాజు పేదలఇళ్ళు కూల్చేయడం దుర్మార్గమని, కూటమి ప్రభుత్వం కూడా వివక్షతో కూడిన పాలన చేస్తుందని ఆయన మండిపడ్డారు. నేటి ప్రభుత్వాలు దళితులు పేదవార్గాలు కార్మిక సమస్యలు రైతాంగ సమస్యలు విద్యా ఉద్యోగ సమస్యలపై దృష్టి సారించాలని, జస్టిస్ పున్నయ్య ఏక సభ్య కమిషన్ కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక కార్యకర్త జి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం అనేక అంశాలు ఇమిడి ఉన్నాయని, ఆర్ఎస్ఎస్ భావజాలంలో మతోన్మాద మనువాద సిద్ధాంతాలను ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులతో కలిసి జెమిలి ఎన్నికలకు బిజెపి సిద్ధమైందని ఆయన అన్నారు. మొదటిగా పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి బలైన భారత పౌరులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి కెవిపిఎస్ కష్టజిల్లా తరపున నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్, నాయకులు ముళ్లపూడి విల్సన్, కొడాలి శర్మ, నూతన అధ్యక్షులుగా బుర్రె రాజు కార్యదర్శిగా సిహెచ్ రాజేష్ ను ఎన్నుకొనగామరో 17మంది తో నూతనంగా జిల్లా కమిటీ ఏర్పడింది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు

కంకిపాడు ప్రభుత్వాసుపత్రిలో

సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బంది

● తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో' లేకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులు వివిధ రకాలైన వ్యాధులను చూపించుకునేందుకు ఆసుపత్రికి వస్తుంటే డాక్టర్లు, సిబ్బంది మాత్రం సమయపాలన పాటించడంలేదని రోగులు అంటున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పట్టించుకునే నాథుడే లేడని, ఓపీ రాసుకునేందుకు గంటపైగా వేచి ఉండాల్సి వచ్చిందని వాపోతున్నారు. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో రోగులు తిరిగి వెళ్లిపోతున్నారు. శనివారం వైద్యాధికారిణి ఆసుపత్రిలో లేకపోవడంతో రోగులు, సిబ్బందిని నిలదీశారు. గతంలో కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి పామర్రు, ఉయ్యూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు నుంచి రోగులు అధికంగా ఇక్కడికి వస్తుండేవారు. కానీ ప్రస్తుతం వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించ కపోవవడం, కొన్నిసార్లు ఆసుపత్రికి కూడా రాకపోవడంపై రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

బిఇడి మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయ పరిధిలో 2024 2025 విద్యా సంవత్సరపు. బి.ఈ.డి. మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కూన. రాంజీ శుక్రవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా: పి. వీర బ్రహ్మాచారి తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయ చరిత్రలో మొదటి సారిగా ఆన్ లైన్ విధానం ద్వారా బిఇడి పరీక్షా పత్రాల ముల్యాంకనం చేశామని, తద్వారా పరిక్షలు ముగిసిన 20 రోజులలో ఫలితాలు ప్రకటించా మన్నారు. ఈ పరిక్షలలో మొత్తం 1254 మంది రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు రాయగా 1012 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 409 మంది సప్లిమెంటరీలో వాయగా 279 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. పునర్మూ ల్యాంకన కొరకు దరకాస్తు చేసుకొను వారు మే 6 వ తారీకు లోపు తమ కళాశాలలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కొమ్మారెడ్డిలో పదో తరగతి విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చారని కొమ్మారెడ్డి పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. శనివారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటల్లాడుతూ తమ పాఠవాల బంటుమిల్లి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ఉన్నతరంగా తీర్చిదిద్దుతోందన్నారు. బంటుమిల్లిలో గత 50 సంవత్సరాల నుండి విద్యారంగంలో అగ్రగామిగ రానిణిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఏపీఆర్జేసీ, పాలీసెట్ లో అనేక స్టేట్ ర్యాంకులు సాధిస్తున్నామని, హై స్కూల్ విభాగంలో ఐఐటి ఫౌండేషన్ క్లాసులు నిర్వహిస్తున్నా మన్నారు. . మారుతున్న విద్యా విధానానికి దీటుగా డిజిటల్ ప్యానెల్ బోర్డులు ఉపయోగించి విద్యా బోధన చేస్తున్నామన్నారు. వివిధ రకాల టాలెంట్ టెస్టులు, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ సంవత్సరం పదో తరగతిలో 580 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను ఆయన అభినందనలు తెలిపారు.

రాష్ట్ర వారసత్వ సంపద ప్రాంతంగా కూచిపూడి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కూచిపూడి గ్రామాన్ని రాష్ట్ర వారసత్వ సంపద గల ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదికను వారంలోగా తయారుచేసి అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో కూచిపూడి ప్రాంత అభివద్ధి పనులపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి అభివద్ధిలో సినిమా తారలు, వ్యాపార దిగ్గజాలను భాగస్వాములు చేసి వారి ద్వారా నిధులు సమకూర్చే ప్రయత్నం చేయాల్సి ఉందన్నారు. కూచిపూడి వెళ్లే రహదారి మార్గంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుంతలను పూడ్చివేయాలన్నారు. కూచిపూడిని కనిపించని వారసత్వ సంపద (ఇన్విజిబుల్ హెరిటేజ్)గా ప్రకటించి మరిన్ని నిధులు సమకూర్చుకునేందుకు యునెస్కో వారికి ప్రతిపాదనలు పంపుటకు డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలన్నారు.[పతి సంవత్సరం డిసెంబర్ మాసంలో కూచిపూడి వార్షికోత్సవాలను యక్షగాన వసంతం పేరుతో వారం రోజులపాటు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక సొసైటీని ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కూచిపూడి అభివద్ధి పనులు, వార్షికోత్సవాల నిర్వహణ జరిగేలా చేయాల్సి ఉందన్నారు. ఈ వ్యవస్థ పటిష్టంగా పనిచేయుటకు, కార్పస్ నిధులు సమకూర్చుకొనుటకు, నిర్వహించుటకు సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు ప్రసన్నలక్ష్మి, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఉయ్యూరు ఆర్డిఓ హేలా షారోన్, జెడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, డి ఆర్ డి ఎ పి డి హరినాథ్, డిపిఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పంచాయతీ రాజ్ – 2025 ఉద్యోగుల క్రీడ సాంస్కృతిక పోటీలల్లో గుడ్లవల్లేరు మండల టీం క్రికెట్ లో ప్రథమ బహుమతి సాధించారు. వారికి జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ చేతుల మీదగా బహుమతులను శనివారం మచిలీ పట్నంలో అందజేశారు. ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో పంచాయతీరాజ్ ఉద్యో గులను జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా దానిలో గుడ్లవల్లేరు మండల టీం ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ బహుమతులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ విజయ సారధి, మండల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 78 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఎంఎస్ఎన్ లాబ్స్ (హైదరాబాద్) నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 78 మంది విద్యార్థుల ఎంపిక అయ్యారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం రవీంద్రనాథ్ ఠాగూర్ సెమినార్ హాలులో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 106 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫార్మసీ, రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు హాజరు కాగా 27 మంది ఫార్మసీ, 51 మంది రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థుల్లో ఏడుగురు నోబుల్ కళాశాల కు చెందిన వారు ఉన్నారు. తొలుత ప్రాంగణ ఎంపికల కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లో ప్రాంగణ ఎంపికలు కోసం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీన్ ఆచార్య వైకె సుందర కష్ణ, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, ఎం ఎస్ ఎన్ లాబ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రచ్చబండ నిర్మాణం పనులు
పరిశీలిస్తున్న సర్పంచ్ గోట్రు విజయభారతి

రచ్చబండ దిమ్మె పనుల పరిశీలన

ప్రజాశక్తి – పామర్రు (గుడివాడ) : పామర్రు మండలం లోని కురుమద్దాలి గ్రామంలో 80 వేల రూపాయలతో రచ్చబండ దిమ్మ నిర్మాణం పనులను సర్పంచ్ గోట్రు విజయ భారతి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాత కురుమద్దాలి పిల్లేడిగట్టు అంబేద్కర్ బొమ్మ దగ్గర ఈ రచ్చబండ దిమ్మను నిర్మిస్తున్నామన్నారు. ఈ ప్రదేశంలో రచ్చబండ దిమ్మ ఉండటం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఇక్కడ నిర్మాణం చేపట్టా మన్నారు. అంతే కాకుండా ఇక్కడే పెద్ద పెద్ద వృక్షాలు ఉండటం వల్ల వేసవి కాలంలో రచ్చబండ దిమ్మపై గ్రామ ప్రజలు కూర్చుని విశ్రాంతి పొందుతారన్నారు.

భూసార పరీక్షలు తప్పక చేయించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రతి రైతు తాము సాగు చేసే నేలను ప్రతి 2 లేదా 3 సంవత్సరాలకు ఒకసారి మట్టి నమూనా తీసి భూసార పరీక్ష చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వివిఎస్ఆర్ఎస్ హరీష్ కుమార్ అన్నారు. శనివారం హరీష్ రావు మీడియాతో మాట్లాడిన ఈ సంవత్సరం ఉంగుటూరు మండలానికి గాను 1475 మట్టి నమూనాలు సేకరించాలని టార్గెట్ ఇచ్చారని, ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని ఆర్ఎస్ కె లోని విఎఎలను సంప్రదించి మట్టి నమూనా సేకరించి విఎఎ ద్వారా ఎస్టిఎల్ ల్యాబ్ కి పంపించి రైతులకు ఫలితాలను సాయి హెల్త్ కార్డు ద్వారా అందిస్తామని తెలిపారు. భూసార పరీక్ష చేయించుకోవడం వలన భూమిలో ఏఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చని తద్వారా వచ్చిన ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం వలన భూమికి కావలసిన మోతాదులో ఎరువులు అందించవచ్చు అని అన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీ పరిధిలో నందిగామ శాఖ గ్రంథాలయంలో 28 నుండి 6వ తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నందిగామ గ్రంథాలయం అధికారి షేక్ మస్తాన్ వలీ శనివారం తెలిపారు. నందిగామలో ఉన్నస్కూలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కథలు చదివించటం, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకముల కంఠస్థ పటించటం, వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదరు కాలాన్ని తమ పిల్లలను తీసుకొని వచ్చి గ్రంథాలయ ఆవశ్యకతను వారికి తెలపాలని కోరారు. పిల్లలకు డ్రాయింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, చెస్ క్యారమ్స్, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు షేక్ మస్తాన్ వలి తెలిపారు.

జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంచాలకుల వారి ఆదేశానుసారం జగ్గయ్యపేట పట్టణ గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం ఈ నెల 28 నుండి జూన్ 6, 2025 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే కథలు చెప్పించడం, కథల పుస్తకాలు చదివించడం, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, తెలుగు హ్యాండ్ రైటింగ్, ఇంగ్లీష్ గ్రామర్, తెలుగు గ్రామర్, ఈజీ మ్యాథమెటిక్స్, పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్‌లలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విజయవాడ : చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణపురంలో పౌర గ్రంథాలయ సంచాలకులు, కార్యదర్శి వారి ఆదేశాలనుసరించి 28 నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి తెలిపారు. ఈ తరగతులు ప్రతి రోజూ ఉదయం 8 గం. నుండి 11 వరకు నిర్వహించబడతాయని అన్నారు. ఈ శిబిరంలో పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, స్పోకెన్ ఇంగ్లీష్, జి.కే, సోషల్, భగవద్గీత శ్లోకాలు, తెలుగు, మ్యాథ్స్, యోగ, తదితర అంశాలపై తరగతులు, ఆటల పోటీలు ఉంటాయనని తెలిపారు. గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని పుస్తకాలు ఇళ్లకు కూడా తీసుకొని వెళ్లి చదవొచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థికి గ్రంథాలయంలో సభ్యత్వం ఉంటే మంచిదని అన్నారు.

29, 30 తేదీల్లో ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిర్భావం చెంది (1962-2024) 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంపాంలో ఈనెల 29, 30వ తేదీల్లో వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుత రాజు తెలిపారు. చిన్న కమతాల్లో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సాంకేతికతను ప్రదర్శించడానికి స్టాళ్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు భారీగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సుకు గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం నుండి 2 బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పారదర్శక పరిపాలన: సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం... కూటమి ప్రభుత్వంలో పారదర్శక పరిపాలన కొనసాగుతుందని ఎపి ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విజయవాడ మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని కూటమి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను శనివారం ఖండించారు. ఆనాడు వైసిపి జగన్ రెడ్డి పాలనలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్ అన్నిటిలో అక్రమాలు జరిగితే జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేక పోయారన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

ప్రజాశక్తి - వత్సవాయి : కట్నం కోసం వేధిస్తున్న భర్తపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుగంచిప్రోలు స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎంఎస్ కె.అర్జున్ తెలిపారు. మండలంలోని నవా పేట గ్రామానికి చెందిన హైమావతికి ఎ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన మస్తాన్‌రావుతో 2022లో వివాహమైంది. భర్త, అత్తమామలు వరకట్నం కోసం వేధింపులకు పాల్పడుతుండటంతో ఏడాదికాలంగా హైమావతి నవాబ్‌పేటలోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. భర్త ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఉపాధి హామీ కార్మికులకు వేసవికాలంలో దినసరి వేతనంతో పాటు సమ్మర్ అలవెన్స్ కూడా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల సమస్యలను అయన శనివారం అడిగి తెలుసుకున్నారు. తనకు వేతన డబ్బులు నెలనెలా రావటం లేదని, ఎండ తీవ్రంగా ఉన్నా నీడ సౌకర్యాన్ని కల్పించటం లేదని తదితర సమస్యలను కూలీలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలతో పనిచేస్తున్న ప్రభుత్వం కూలి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆ వేదన వ్యక్తం చేశారు. పనిప్రదేశాల్లో మెడికల్ కిట్లు, మంచినీరు, షామియానా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి వేతన రేటు

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రోజుకు రూ.600 పెంచి, పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేట్లు బుడుపుల మరియమ్మ, కె.ఆనందరావు, పి.పుష్ప, శ్రీను, కృష్ణ బాబు, రాధ మ్మ, రవీంద్ర పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ : విలువైన వస్తువులను దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్‌చేసి, అతని వద్ద నుండి పోలీసులు రూ.2 లక్షల విలువైన 20 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మాచవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనసీమ జిల్లాకు చెందిన బాధిత ఫిర్యాదిని హైదరాబాద్‌కు చెందిన కిలారి నాగరాజు విజయవాడ కేంద్రంగా మాయమాటలు చెప్పి, కత్తితో బెదిరించి, అతని వద్ద నుంచి బంగారపు చైన్, ఉంగరాలు, లాక్కొని నిందితుడు నాగరాజు ఉడాయించాడు. దీనిపై ఈ నెల 22న విజయవాడ మాచవరం పోలీసు స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. మాచవరం పోలీస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ సిహెచ్. ప్రకాష్, వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితుడి కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మాచవరం ఇనిస్పెక్టర్ ప్రకాష్ వారి సిబ్బందితో వారధి వద్ద నిందితుడైన హైదరాబాదు నిజాంపేట, ప్రగతి నగర్ ఏరియాకు చెందిన కిలారి నాగతేజను అదుపులోనికి తీసుకుకొని విచారించారు. అనంతరం అతని వద్ద నుండి రూ.2 లక్షల విలువైన 20 గ్రాముల బంగారపు ఉంగరాలు, బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు కిలారి నాగతేజ స్వస్థలం బాపట్ల జిల్లా. తల్లిదండ్రులు బతుకుదెరువు నిమిత్తం హైదరాబాదు వెళ్లి అక్కడ జీవిస్తున్నారు. నాగరాజు బీటెక్ చదువుకునే క్రమంలో చెడు వ్యసనాలకులోనై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సోషల్ మీడియా వేదికగా యువతులను పరిచయం చేసుకొనేవాడు. దొంగతనాలకు పాల్పడ్డాడు. సాంకేతిక ఆధారాలు ఉపయోగించుకొని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ నేరాన్ని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన మాచవరం ఇన్‌స్పెక్టర్, మాచవరం సబ్ ఇన్‌స్పెక్టర్లు జి.శంకరరావు, సిబ్బందిని అధికారులు అభినందించారు.

పోప్ ఫ్రాన్సిస్‌కు కన్నీటి నివాళి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విశ్వశాంతిదూత, జగద్గురువులు, పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ కతోలిక శ్రీసభలో అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ విజయవాడ కేథలిక్ డయోసిస్ బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. దివంగత పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ సేవలను కొనియాడుతూ శనివారం ఉదయం బెంజిసర్కిల్ సమీపంలోని సెయింట్ పాల్స్ కథెడ్రల్లో విజయవాడ కేథలిక్ డయోసిస్ ఆధ్వర్యాన పోప్ ఫ్రాన్సిస్‌కు కడసారి నివాళ లర్పిస్తూ, అంతిమ దివ్య పూజాబలి సమర్పణ చేశారు. తొలుత పవిత్ర పూజాపీఠంపై దివంగత పోప్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మొన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫాదర్ మెశపాం గాబ్రియేలు, లయోల కళాశాల రెక్టర్ ఫాదర్ పుదోటి రాయప్పజాన్ తదితర గురువులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిషప్ రాజారావు పోప్ ఫ్రాన్సిస్ సేవలను కొనియాడుతూ సందేశమిచ్చారు. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ళ పరిపాలనా కాలంలో కొత్త సంస్కరణలకు నాంది పలికారని గుర్తు చేశారు. అనంతరం 150 మందికి పైగా గురువులతో కలసి అంతిమ సమస్టి దివ్యపూజాబలి

పోప్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్నరాజారావు, తదితరులు

సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేథలిక్ డయోసిస్ పొక్రెయిటర్ ఫాదర్ బి. ఆనంద్ బాబు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి, ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప, ఫాదర్ పసల తోమస్, ఫాదర్ కె.కుమార్‌రాజా, ఫాదర్ వినోద్ తదితర గురువులు, కన్యాస్త్రీలు, గహస్థ క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పట్టణ పోలీసులు శనివారం తనిఖీ చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది జాతీయ రహదారి నుంచి జగ్గయ్యపేట పట్టణంలోకి విచ్చేసే అండర్ బైపాస్ వద్ద ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సు వంటి వాహనాలను తనిఖీ చేశారు. వచ్చే నెల రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధానికి వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లుగా తెలుస్తోంది.

జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు పోలీసుల ఆధ్వర్యంలో చిల్లకల్లు గ్రామ సమీపంలోని టోల్‌గేట్ వద్ద చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

విస్సన్నపేట : విస్సన్నపేటలో ఎస్ఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు, లాడ్జీలు, మామిడి మార్కెట్లలో శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానితులను విచారించారు. మండలంలో ఎవరైనా అనుమానితులు గానీ అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కంచికచర్ల : పెహల్గాంలో ఉగ్రవాదులు దాడి ఘటన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు కంచికచర్లలో శనివారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. హైదరాబాద్ రోడ్డులోను, తెలంగాణలోని మధిర వైపు రోడ్డు నుండి వచ్చే వాహనాలను స్థానిక ఎస్ఐ బి.రాజు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలను, కార్లను ఆపి తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్ళు డీవీఆర్, ఉపేంద్ర, మురళి, అశోక్, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండపు దశరథ జనార్థన్ సారధ్యంలో మండలంలోని బండిపాలెం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు ముఖ్య అతిథులుగా నెట్టెం శివరాం, వైవిఎస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసరావు, జయప్రద ఫౌండేషన్ టీం, డాక్టర్స్, సిబ్బంది కంటి చూపుతో బాధపడుతున్న పేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సేవలందించడం, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వేదాద్రి దేవస్థాన పూర్వ ప్రధాన అర్చకుడి మృతికి సంతాపం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి పూర్వ ప్రధానార్చకులలో ఒకరు, ప్రస్తుత ప్రధాన అర్చకుల్లో ఒకరైన వేదాంతం శ్రీధరాచార్యులు తండ్రి వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు (75) శుక్రవారం ఉదయం మృతి చెందారు. గురువారం స్వల్ప అస్వస్థతకు గురైన ఆయనను ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు మగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పలువురు ప్రముఖులు లక్ష్మీనరసింహాచార్యులు మృతదేహాన్ని సందర్శించారు.

గొట్టుముక్కల గ్రామ టిడిపి అధ్యక్షుడిగా గోగినేని

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ టిడిపి నూతన అధ్యక్షునిగా గ్రామ ఉపసర్పంచ్ గోగినేని అమర్నాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం గొట్టుముక్కల గ్రామంలో పార్టీ గ్రామం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, టిడిపి మండల అధ్యక్షులు కోగంటి బాబు, సర్పంచ్ తుళ్ళిమళ్లీ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

జడ్జి లెనిన్ బాబుకు సన్మానం చేస్తున్న న్యాయవాదులు

జడ్జి లెనిన్ బాబుకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన విజయవాడ 6వ జూనియర్ సివిల్ జడ్జి జి.లెనిన్ బాబును శనివారం న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, సీనియర్ జూనియర్ న్యాయవాదులైన నంద్రు శ్రీరామ్మూర్తి, బొమ్మిశెట్టి ఫణి కుమార్, గుడిసె సుమన్, వేల్పుల ప్రభాకర్, ముళ్ళపాటి అశోక్, కోండ్రు గోపయ్య, స్వామి, కన్నెగంటి జీవరత్న ఆఫీస్ గుమస్తా దున్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ రోజులే పని కల్పిస్తున్నారు

● నాయకుల వద్ద ఉపాధి కార్మికుల ఆవేదన

మొవ్వలో...

ప్రజాశక్తి-మొవ్వ : మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని, పంట బోదుల తో పాటు ఇతర పనులు గుర్తించాలని, పనుల్లో యంత్రాలు వినియోగించరాదని, ఏ పీ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. శనివారం మొవ్వ మండలంలో భట్ల పెనుమర్రు, బార్లపూడి గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మంచినీరు, టెంటు, మెడికల్ కిట్టు ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని, పనులు చాలా తక్కువ రోజులే

మోపిదేవిలో...

చూపిస్తున్నారని, వంద రోజుల పని పథకం అని చెప్పిన జాబ్ కార్డ్ కలిగిన వారికి గత సంవత్సరం 18 రోజులు మించి పనులు చూపలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శీలం నారాయణరావు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మండలం పరిధిలోని ఉత్తర చిరువోలు లంక, మేరకనపల్లి, మగతాలంక గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ కార్మికుల సమస్యలను ప్రజాసంఘాల నాయకులు అడిగి తెలుసుకున్నారు. మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరావు, చిరువోల్లంక గ్రామ శాఖ కార్యదర్శి సంసోను, దోనే సహదేవుడు తదితరులు పాల్గొన్నారు

శ్యామ్ కిషోర్‌నాయుడుకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడును పలువురు ప్రముఖులు పరామర్శించారు. శ్యామ్ కిషోర్ నాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వైసిపి యువనేత బడే గౌతం శనివారం శ్యామ్ కిషోర్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన అనుచరులు వారే బసవరావు అద్దంకి శేషు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు యా సం చిట్టిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పూలే అభిమాన సంఘ నాయకులు పుప్పాల సాంబశివరావు, దళిత చైతన్య వేదిక అధ్యక్షుడు కిషోర్ అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు శ్యామ్ కిషోర్ ను కలసి పరామర్శించారు.

నీటి తీరువా బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల పరిధిలో 1433, 1434 ఫసలీలకు సంబంధించి నీటి తీరువా వసూలుకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం డిమాండ్ నోటీసులు సిద్ధంచేసినట్లు మండల తహ సీల్దార్ ఎం సురేశ్ బాబు తెలిపారు. రైతులు చెల్లించవలసిన బకాయి వివరాలు గ్రామ సచివాలయంలో తెలుసుకుని చెల్లించవచ్చని, దీనికి సంబంధించి పూర్తి సమాచారానికి గ్రామరెవిన్యూ అధికారులను సంప్రదింలన్నారు. నీటి తీరువా చెల్లించిన మొత్తానికి త ప్పనిసరిగా గ్రామసచివాలయం నుండి రసీదు తీసుకోవాలని సూచించారు. మండలంలో నీటి తీరువా బకాయిలు షుమారు రూ.55 లక్షలు రైతులనుండి రావలసి ఉందని తెలి పారు. రైతులు చెల్లించిన తీరువాతో కాల్వల అభివృద్ధికి నీటిపారుదలశాఖ వినియోగి స్తుందని, బకాయిలు వెంటనే చెల్లించి రైతులు సహకరించాలని కోరుతున్నట్టు తెలి పారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు శాఖా గ్రంథాల యంలో ఈనెల 28 నుండి జూన్ 6 వరకు బాలలకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అధికారి బి రమణి తెలిపారు. ఉదయం 8 నుండి 11 గంటలవరకు నిర్వహించే శిక్షణతరగతుల్లో భాగంగా కథలు పుస్తకాలు చదివించడం, కథలుచెప్పించుట, స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, చెస్, క్యారమ్స్, యోగ, ధ్యానం, సంగీతం, లెక్కలు సులభ పద్ధతిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నేర్పిస్తామన్నారు. తల్లి తండ్రులు వారి పిల్లలను శిక్షణ తరగతులకు పంపించి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : గ్రంథాలయంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఉంగుటూరు గ్రంథాలయ శాఖ అధికారి ఉప్పలపాటి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం చంద్రశేఖర రావు మీడియాతో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు ఈనెల 28 వ తేదీ నుంచి జూన్ 6 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని అన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ ద్వారా ఇచ్చే కరపత్రాలను కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ శనివారం సిడింబి అగ్రహారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈడేపల్లి గ్రంథాలయ శాఖ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ ఇస్తారని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, ఈడేపల్లి శాఖ గ్రంథాలయ నిర్వాహకురాలు,కోన వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

శేషాద్రిరావు కళాశాలకు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రుస 2.0 కార్యక్రమంలో స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలకు ఆవిష్కరణలు-2025 విభాగంలో అత్యుత్తమ పురస్కారం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ శనివారం తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ లో మేధో సంపత్తి స్పందనానుభూతి" అను నినాదంతో ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న ప్రతిభ- నైపుణ్యాలను ప్రదర్శించేటందుకు ఇదొక చక్కటి వేదిక అని డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆక్వా రైతులకు రొయ్యల పెంపకానికి, చెరువుల సాగు బడికి ఉపయోగపడే సాధనాన్ని సమకూర్చడం ద్వారా విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చుననే సందేశాన్ని తమ ప్రదర్శన ద్వారా ఎస్.ఆర్.జి.ఈసి. విద్యార్థులు ఇన్నోవేషన్-2025 పురస్కారాన్ని, ధ్రువీకరణ పత్రాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ జి.సింహాచలం చేతుల మీదుగా పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు శాస్త్రీయ సలహాదారునిగా డాక్టర్ బి.మహేష్ బాబు, మెంటర్ గా డాక్టర్ కె. అశోక్ రెడ్డిలు వ్యవహరించారన్నారు.

వైభవంగా ఎంపియుపి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శ క్రవారం రాత్రి అశ్వారపాలెం గ్రామంలో జడ్పీ హైస్కూల్ గా అప్గ్రేడ్ అయిన ఎంపీయుపి స్కూల్ 83వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ప్రకారం 60 మంది విద్యార్థులు ఉంటే జడ్పీ హైస్కూల్ మంజూరు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో 83 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల కషితో హై స్కూల్ గా మారేందుకు అనుమతి లభించిందన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్ పాఠశాల క్రీడా ప్రాంగణ కొనుగోలు నిమిత్తం రూ 1, , 11,16లు విరాళం ప్రకటించారు.నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఎంఈఓ ఎన్ శివ శంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పాలి : గౌతమ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని ఇసుక, బియ్యం, మద్యం ఇలా అందినదల్లా దోసుకు తింటున్నారని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, ఆయన కుమారుడు, అల్లుడిపై బహిరంగంగా ఆరోపణలు చేసింది మరెవరో కాదని సాక్షాత్ అధికార కూటమి పార్టీలోని బాధ్యత కలిగిన మండల స్థాయి నాయకులేనని దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌పై ఉందని వైసీపీ యువనేత గౌతమ్ కోరారు. శనివారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో

సమావేశంలో మాట్లాడుతున్న బడే గౌతం

రాచరిక వ్యవస్థను తలదన్నే విధంగా పాలన సాగుతుందని, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఒక్కొక్కరు ఒక్కో ప్రాంతాన్ని విభజించుకొని దోచుకు తింటున్నారని స్పష్టమవుతుందని గౌతమ్ ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు బర్రె బసవ రావు, అద్దంకి శేషు, రాజనాల తేజ, గల్లా జితేంద్ర పాల్గొన్నారు.

మినుముకు మద్దతు ధర కల్పించాలని వినతి

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని జనార్ధనపురం గ్రామంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి ఎమ్మెల్యే రాముకు మినుము పంటకు మద్దతుధర గురించి వినతిపత్రాన్ని అందించారు. ప్రైవేటువ్యాపారులు క్వింటాకు 7400 రు బదులు 7 వేల రూపాయలకు కొంటున్నారరని, పంట దిగుబడి, ధరతగ్గి ఎకరానికి సగటున 2వేల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. గుడివాడ మార్కెట్ యార్డులో

మినుము కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వర, ఈవోపిఆర్డి బాషా, ఇరిగేషన్ డిఈ, ఏఈ, ఆర్ఐ గణేష్, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రహ్మానందపురం పాఠశాలను తరలించొద్దు : సిపిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని ఒక పట్ల వారి పాలెం పంచాయతీ శివారు ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అక్కడనుండి తరలించరాదని జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడల్ పాఠశాల లు తీర్చిదిద్దే పేరుతో పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతులను ఒకపట్లవారిపాలెంలోని పాఠశాలకు అనుసంధానం చేయడం సరైంది కాదని తెలిపారు. ఎస్సీ కాలనీలో తమకు అందుబాటులో ఉన్న పాఠశాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపుతారని అక్కడనుండి దూర ప్రాంతానికి పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు సిద్ధపడరన్నారు. రోజువారి కూలి చేసుకొని బతికే వారు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు అధిక ఫీజులు కట్టి బస్సులలో పంపలేరన్నారు. వారికి అందుబాటులో ఉండాల్సిన పాఠశాలలను ఆధునీకరణ పేరుతో వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవాలని ప్రభుత్వం నిర్దేశిస్తే ఎస్సీల పిల్లలు చదువుకు దూరం అవుతారు తప్ప ప్రభుత్వం సాధించేది ఏమీ లేదని తెలిపారు.

రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కషితో అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామంలో శ్మశాన వాటిక కు రహదారుల అభివృద్ధి చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులు 13 లక్షలు మోదుమూడి స్మశాన రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు కేటాయించారు. ఇందులో స్మశాన రోడ్ అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ 9 లక్షలతో ఒక సిసి రోడ్డు, రూ నాలుగు లక్షలతో ఒక సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీనితోపాటు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 15 ఆర్థిక సంఘం నిధులు రూ రెండున్నర లక్షలతో శ్మశానం లోపల కంకర జి ఎస్ బి రోడ్డు నిర్మాణం చేపట్టారు.

యాప్‌లపై ఆటో కార్మికుల సమరం

ఓలా, ఊబర్, రాపిడో తదితర బడా కంపెనీల యాప్‌లను నిషేధించాలని కోరుతూ వందలాది మంది కార్మికులు కదంతొక్కడం ఆయా యాప్‌ల పట్ల కార్మికుల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో అర్థమవుతుంది. తమ కడుపుకొడుతూ ఉపాధిని దెబ్బతీస్తున్న యాప్‌లపై తాము వ్యక్తం చేసిన తీవ్ర ఆగ్రహంతోనైనా పాలకుల్లో కదలిక రావాలని ఆటో కార్మికులు ఆశిస్తున్నారు. ఏప్రిల్ 22వ తేదీన సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన విజయవాడలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్‌టిఎస్ రోడ్డులో వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భానునగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆటో కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలుపుతున్నాయి. యాప్‌ల పేరుతో ఓవైపు ప్రయాణీకులను, మరోవైపు ఆటో కార్మికులను దోచుకుంటున్నాయి. మరోవైపు ఈ సంస్థల యాప్‌లలో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయి. పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ రేట్లు, బీమా ఇతర ఖర్చులతోపాటు భారీగా జరిమానాలు పెరిగిపోవడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బడా సంస్థలు పోటీ పడుతూ ప్రయాణీకులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయి. ప్లాట్‌ఫారం ఫీజు, కమీషన్ల పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయి. ప్రయాణీకులకు రాయితీలు ఇస్తున్నట్లు మోసపూరిత ప్రకటనలు చేస్తూ మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనిపించినా భవిష్యత్తులో అటు ప్రయాణీకులను, ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయి. ఎటువంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయి. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపుతున్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయం. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగమే అవుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీగా జరిమానాలు విధించడం అన్యాయం. ఆటో కార్మికులకు విధించే జరిమానాను రూ.100 జరిమానాను రూ.1000కి పెంచడం దుర్మార్గం. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్లు, ఇతర వాహనాలపై పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది, రవాణా అధికారులు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ పథకాల గురించి చూస్తే... వాహన మిత్ర పథకం కింద గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన రూ.10 వేలను రూ.15 వేలకు పెంచుతామని టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అయితే అధికారంలోకి వచ్చి పదకొండు నెలలైనా కూటమి ప్రభుత్వం నోరు మెదపటం లేదన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా సంస్థల యాప్‌లను నిషేధించాలని, గతంలో ప్రకటించినట్లు కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలని ఆటో కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. బడా రవాణా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగిన చట్టాలు రూపొందించాలని కోరుతున్నారు. ప్రయాణీకులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- డెస్క్

ఆభరణాలను ప్రదర్శిస్తున్న మోడల్స్

మలబార్ 'మైన్ డైమండ్ షో' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతి పెద్ద జ్యూయలరీ అయిన మలబార్ గోల్డ్ డైమండ్స్ 'మైన్ డైమండ్ షోను" ప్రారంభించింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను శనివారం ఎంజి రోడ్డులో గల షోరూంలో ప్రారంభించారు. ఈ డైమండ్‌షోకి ముఖ్య అతిథులుగా వినియోగదారులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం మాట్లాడుతూ రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. విజయవాడ షోరూంలో శనివారం నుంచి మే 4వ తేదీ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని తెలిపారు. గోల్డ్ అన్ కట్ అండ్ జెమ్ స్టోన్ ఆభరణాల తరుగు ఛార్జీలపై, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అడ్వాన్స్ బుకింగ్‌తో ఒక వెండి నాణెం పొందవచ్చని తెలిపారు. 'వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.దివ్య, పూజిత, క్రితి, ప్రణవి షోరూం హెడ్ అర్జున్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జున హాస్పిటల్

ఎండోస్కోపీ విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అత్యంత సురక్షితమైన, నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలందించడంలో అగ్రగాములో ఒకటిగా నాగార్జున హాస్పిటల్ గ్యాస్ట్రో - ఇంటెస్టైనల్, పల్మనాలజీ ఎండోస్కోపీ విభాగం జాతీయ గుర్తింపు సాధించిందని ఆసుపత్రి చైర్మన్ అండ్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ కొడాలి జగన్మోహన్ రావు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎండోస్కోపీ నాణ్యతా ప్రమాణాలను పెంపొందించి, లోటుపాట్లను గుర్తించి ఉత్తమ చికిత్సా విధానాలను ప్రోత్సహించే లక్ష్యంతో 'కాన్సెడరేషన్ ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్' జాతీయ స్థాయిలో నిర్వహించిన 'ఎండోసేఫ్' ఆడిట్లో భాగంగా 'నాగార్జున'కు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు, గౌరవం లభించాయన్నారు. ఈ అరుదైన ఘనతను ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన ఏకైక హాస్పిటల్ 'నాగార్జున' అని తెలిపారు. విజయవాడ కానూరులోని నాగార్జున హాస్పిటల్‌లో ఆసుపత్రి చైర్మన్ అండ్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ కొడాలి జగన్మోహన్‌రావు, అడ్మిన్ సిఒఒ ధనిష్ట బత్తుల విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొడాలి జగన్మోహన్‌రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎండోస్కోపీ నాణ్యత ప్రమాణాలను పెంపొందించి, లోటుపాట్లను గుర్తించి ఉత్తమ చికిత్సా విధానాలను ప్రోత్సహించే లక్ష్యంతో 'కాన్సెడరేషన్ ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్' జాతీయ స్థాయిలో నిర్వహించిన 'ఎండోసేఫ్' ఆడిట్లో భాగంగా 'నాగార్జున' ఆసుపత్రికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ నాగార్జున హాస్పిటల్‌కు మాత్రమే ఈ గుర్తింపు దక్కిందన్నారు. 32 ఏళ్ళుగా నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేని వైద్యసేవలందిస్తున్న నాగార్జున ప్రస్థానంలో ఇదో మైలు రాయి అని చెప్పారు.

సర్టిఫికెట్‌ను చూపుతున్న ఆస్పత్రి యాజమాన్యం

ఒకే కుటుంబంలో ముగ్గురికి గిన్నిస్ రికార్డు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

పట్టణంలోని కాకాని నగర్‌కు చెందిన కె.ప్రవంతి వారిపిల్లలు మెస్సి ఆగస్త్యా, మేధా అజాలియ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. వీరికి సంగీతంపై ఉన్న ఆసక్తిని గమనించిన తండ్రి విజయ్ వర్ధన్ హాలెల్ మ్యూజిక్ స్కూల్ వారు నిర్వహించే సంగీత శిక్షణ కార్యక్రమంలో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ ద్వారా స్వరాలు, కీబోర్డ్ వాయిద్యంపై నైపుణ్యం సంపాదించారు. డిసెంబర్ 1, 2024న నిర్వహించిన ప్రపంచ స్థాయి సంగీత కార్యక్రమంలో 18 దేశాల నుండి మొత్తం 1,090 మంది ఆన్‌లైన్ ద్వారా ఒకే టైంలో కీబోర్డ్‌పై సరళి స్వరాలు వాయించగా 1,046 మంది అర్హత సాధించారు. ప్రపంచ గిన్నిస్ బుక్ అధికారులు దీనిని గిన్నిస్ ప్రపంచ రికార్డ్‌గా గుర్తించారు. ఈ కార్యక్రమంలో కెప్రవంతి వారిపిల్లలు మెస్సి ఆగస్త్యా మరియు మేధా అజాలియ కూడా పాల్గొన్నారు. ఈ నెల 25 విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఈ రికార్డ్ సర్టిఫికెట్‌ను గిన్నిస్ అధికారులు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని స్కూల్ యాజమాన్యం, సంగీత బోధకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, బంధువులు అభినందించారు. ఎంఎల్ఎ రాజగోపాల్ తాతయ్య వారిని సన్మానించారు.

కిసాన్ కార్డుల పేరుతో ప్రజలకు కుచ్చుటోపీ : సిపిఎం

ప్రజాశక్తి - గంపలగూడెం :

కిసాన్ కార్డుల పేరుతో ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొందరు వ్యక్తులు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బృందాలుగా పర్యటించి, ప్రజలను మోసం చేస్తున్నట్లు వివరించారు. ఈ విధానం ప్రధానంగా వినగడప, అనుములంక గ్రామాలు పర్యటించి, ప్రతి రైతు, ప్రతి మహిళ వద్ద కిసాన్ కార్డు ఇస్తున్నామని నమ్మబలికి రూ.200లు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీని ద్వారా ఎరువులు, విత్తనాలు, వివిధ రూపాల్లో సబ్సిడీలు మంజూరు అవుతాయని నమ్మ బలికినట్లు వివరించారు. ఈ విషయమై అనుమానించిన కొందరు రైతులు సదరు వ్యక్తులను నిలదీయగా, కార్డుల జారీ చేసే వ్యక్తులు నీళ్లు నమిలినట్లు చెప్పారు. ఎటువంటి రుసుము చెల్లించకుండానే ఇవ్వవలసిన కార్డులకు వసూళ్లుచేయడంపై మండిపడ్డారు. పైగా కార్డుకు సంబంధించిన క్యూఆర్ కోడ్ కూడా పనిచేయడం లేదన్నారు. అదేమని ప్రశ్నిస్తే జూన్,జూలై నెలలో యాక్టివేట్ అవుతాయని జవాబు చెప్పినట్లు తెలిపారు. వీరి మోసాన్ని వ్యవసాయాధికారులకు తెలపడంతో వారు వసూలు చేసిన రూ.200 తిరిగి ఇచ్చేశారని తెలిపారు. ఈ విషయమై గంపలగూడెం వ్యవసాయ అధికారి బి.సాయిశ్రీని ఆరా తీయగా, అది ఒక ప్రత్యేకమైన స్వచ్ఛంద సంస్థగా పేర్కొంటూ, వ్యవసాయ శాఖకు సంబంధం లేదని తేల్చి చెప్పారు.

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మే 20వ తేదీ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయమని జొన్న సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ మనువాద భావజాలాన్ని పునఃస్థాపితం చేసేలా ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, రావెళ్ల శేషు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో కార్మికులతో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్

చందర్లపాడు సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణ్

చందర్లపాడు : బిజెపి కార్పొరేట్, హిందుత్వ, మనువాద విధానాలపై మే 20 జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిలవాలని సిపిఎం చందర్లపాడు శాఖా సమావేశం పార్టీ కార్యాలయంలో వేల్పుల ఏసోబు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియల్ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడారు. అరిగెల శ్రీనివాసరావు, శీతారావమ్మ, శివమ్మ, షేక్ ఉద్దండు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్త బోరింగ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50 డివిజన్ పరిధిలో గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంక్ భగత్ సింగ్ రోడ్‌లో కొత్తగా మంజూరైన బోరింగ్‌లను కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి ఎద్దడి విద్యుత్ సరఫరా అంతరాయాలు పైప్‌లైన్ మరమ్మతులు సందర్భాల్లో మంచినీటి సరఫరాకు జరిగే ఆటంకాలను నివారించేందుకు బోరింగులు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల ఇబ్బందుల్ని కమిషనర్ దృష్టికి కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి బోరింగులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎఇ శ్రీనివాస్ స్థానిక పెద్దలు బి.దుర్గారావు, ఎస్.చిట్టిరమణ లోవరాజు, లక్ష్మణ లక్ష్మి సిహెచ్.దుర్గారావు, రవి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కేశఖండన కార్మికులకు వేతన పెంపు అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణ కేశఖండన కార్మికులకు కనీస వేతనం రూ.25 వేలుగా నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కేశఖండన కార్మికుల జెఎసి పూర్వపు గౌరవ అధ్యక్షులు, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఈ మేరకు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకు రూ.20 వేలు కనీస వేతనంగా ఇస్తూ ఆపై వచ్చే ఆదాయాన్ని కూడా నాయి బ్రాహ్మణులకు అందిస్తున్నారని అదే తరహాలో 25 వేల రూపాయలకు మించి వచ్చే ఆదాయాన్ని కూడా కేశఖండన కార్మికులకే ఇవ్వాలని వారు కోరారు. రూ.25వేల కనీస వేతనాన్ని రాష్ట్రంలోని కేశఖండన కార్మికులం దరికీ వర్తింపచేయాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఫీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.